# సంఘర్షణ



"ఇటు వెళ్ళండి ఆమె చూస్తారు"

ఏదో ఆలోచిస్తూ కూర్చున్న శారద తలఎత్తి చూసింది.

ఎదురుగా — ఒక యువకుడు... అతని ప్రక్క — ఒక యువతి. ఆమె భుజంమీద మూడేళ్ళ పాప.

ప్రశ్నార్థకంగా శేఖర్ వైపు చూసింది డాక్టర్ శారద.

ఆమెకు ఆశ్చర్యకరంగా ఉంది అతని చర్య.

శేఖర్ ఈ కేసు తనకు ఎందుకు డిరక్ట్ చేశాడు?

తను గైనకాలజిస్ట్ ఆడవాళ్ళ కేసులు మాత్రమే చూస్తుంది. మిగిలినవన్నీ శేఖరె చూస్తాడు. ఇన్నేళ్ళూ ఆ పద్ధతే అమలుజరుపబడుతూ వచ్చింది.

మరి....

డాక్టర్ శారద ఒక్కసారి ఆలోచనలో పడింది.

ఇన్నాళ్ళనుండీ సాగుతున్న అలవాటుకి విరుద్ధంగా యిప్పుడీ కేసుని శేఖర్ తనకెందుకు పంపినట్లు?

"పోలియో...." అన్నాడు శేఖర్ శారదకు హింట్ యిస్తున్నట్లు.

తల వంకించి పరిశీలనగా అతని ముఖంలోకి చూసింది శారద.

అతని ముఖం ఎప్పటిలా ప్రశాంతంగా లేదు. ఏవో స్మృతుల నీడలు పడుతున్నట్లు మలినమై ఉందతని వదన మండలం. అతని కన్నులెందుకో ఆషాఢ మేఘాల పోలికలు తెచ్చుకుంటున్నాయి. అతనివద్ద పేషెంట్లెవరూ లేరు.

"పాపను అలా బెంచీమీద పడుకోబెట్టండి". సైత్ పవరించుకుంటూ అంది శారద.

పాప అందంగా ఉంది. ముఖం చందమామలా ఉంది. కన్నులలో పసితనపు అమాయకత్వం తాలూకు కాంతులు నిండి ఉన్నాయి. ముద్దుగా, బొద్దుగా ఉంది. రెండు నిముషాంపాటు ఆ పాపను తదేకంగా పరిశీలించింది డాక్టర్ శారద. అప్పుడు మెల్లగా పాప కాళ్ళను తన చేతులలోకి తీసుకుంది.

మరుక్షణం ఆమె హృదయం జాలిగా మూలిగింది.

మెత్తని బంగారంతో చేసినట్లున్నాయ్ పాప కాళ్ళు. ఏటొచ్చీ వాటిలో చలనము, శక్తి అతి తక్కువ. చేతులూ అంతే. అందమూ ఆకృతి తప్ప అవసరమైన


బలంలేదు వాటికి. నిశ్చయంగా యిది పోలియో.

"పోలియో ఇంజక్షన్లిప్పించ లేదూ?"

"లేదు" అన్నాడు పాప తండ్రి.

శారదకు కోపం వచ్చింది— అతని మూర్ఖత్వం మీద. ఆమె కోపానికి ముఖ్య కారణం— అందమైన ఆ పసిపాపమీద అతి త్వరగా ఏర్పడిపోయిన అవధులు మీరిన జాలి.

"త్రిపులాంటిజిన్ యిప్పించారా?"



# కవిత

మళ్ళీ అపరాధిలాగే అడ్డంగా తల ఊపాడతను.

కోపం పట్టలేకపోయింది డాక్టర్ శారద.

పెద్దల కోసమూ, పేదలకోసమూ ఏమీ చెయ్యలేకపోతున్నా పసిపిల్లల కోసం కొన్ని సహాయాలు చేస్తూంది ప్రభుత్వం. ఇనాక్యులేషన్, త్రిపులాంటిజిన్, పోలియో యింజక్షన్లు— యిటువంటివి ఉచితంగా లభించే అవకాశాలను ప్రభుత్వమూ, రోటరీ మొదలైన కొన్ని క్లబ్బులూ కల్పిస్తూనే వున్నాయి. జీవితమంతా ముందే ఉన్న పసి పాపలకివి అత్యవసరాలు. ఈ దేశంలో పాతుకుపోయిన నిరక్షరాస్యతో లేక వేదాంత భావమో కాని. ఎవరో తప్ప పిల్లలను ప్రమాదాలనుంచి ముందుగా రక్షించేందుకు ప్రయత్నించరు.

గోటితో పోయేదాన్ని గొడ్డలివరకూ తెచ్చుకునే మూర్ఖత్వం ఈ దేశ ప్రజలలో ప్రబలిపోయింది.

ఏమాత్రం ముందు జాగ్రత్తపడినా— ఆపిల్ పండులాటి ఈ పసిపాపకు భవిష్యత్తు అనిశ్చితంగా అయ్యేదికాదు. ఈ సితిలో ఎంత శ్రమపడినా పాప అవయవాలలో పూర్తిగా చలనమూ శక్తీ తెప్పించగలగడం సంశయాస్పదమే. పండువంటి పాప జీవితం గాలిలో దీపం అయిపోయింది పెద్దవాళ్ళ అజ్ఞానం మూలంగా. ఇప్పుడు మందులు చేయగలిగింది అతి తక్కువ. అంతా దైవాధీనం. ఏం చేసినా పాప కాళ్లూ చేతులూ సవ్యంగా అవుతాయో, కావో?

శారద శేఖర్‌వంక చూసింది.

శేఖర్ పాప తల్లిదండ్రులవంక చూస్తున్నాడు.

అతను తీవ్రంగా ఆలోచిస్తున్నాడనడానికి ఆ కళ్ళే సాక్ష్యం. ఆ కన్నులలో అపరిమిత కుతూహలం నిండి వుంది.

ప్రిస్క్రిప్షన్ వ్రాసి— "మీరు కూడా చూడండి" అంటూ చీటీ అందించబోయింది శారద.

"అవసరం లేదు" అనేసి హఠాత్తుగా అతను లేచి వెళ్ళిపోయాడు. తెల్లబోయి సర్దుకుందామె.

"రేపు ఇంజక్షన్లూ, మందులూ కొనుక్కురండి. పాపకు తప్పకుండా నయమౌతుంది" అంటూ ప్రిస్క్రిప్షన్ అందించింది.

గడియారం ఆరు కొట్టింది.

కన్సల్టింగ్ హాల్ ఖాళీగా ఉంది.

భారంగా లేచింది డాక్టర్ శారద శేఖర్ వెళ్ళిపోయాడు తనకంటె ముందుగా? ఎందుకని? ఏనాడూ లేనిది యివాళ ఎందుకిలా జరిగింది? హాస్పిటల్‌కు రావడమూ, వెళ్ళడమూ—యిద్దరూ కలిసి చేసేవారు. ఈ అలవాటు నెందుకు తప్పించాడు శేఖర్? తనకోసం ఐదు నిముషాలు ఆగలేక పోయాడా?

నౌకరు వచ్చి లోపల తాళాలు వేయడం ప్రారంభించాడు.

శారద లోపలకు నడిచింది.

ముఖం కడుక్కుని— బొట్టూ, కాటుకా, గులాబీ పెట్టుకుని— లైట్‌కలర్ చీర కట్టుకుని డ్రాయింగ్‌రూములోకి వచ్చింది పావుగంటలో.

శేఖర్ కూర్చునే సోఫా ఖాళీగా కనిపించింది.

"అయ్యగారేరీ?" టీపాయ్‌మీద కోపాతో టీ. కప్పులూ అమరుస్తున్న నౌకర్ని ప్రశ్నించింది శారద.

"ఇవాళ టీ తాగనని వారి గదికి వెళ్ళిపోయారమ్మా" అన్నాడు వాడు.

తనే కోపాతో టీ. కప్పులూ పట్టుకుని శేఖర్ గదికి నడిచింది శారద.

దగ్గరగా వేసి ఉన్న శేఖర్ గది తలుపులు మెల్లగా తోసేసరికి. కిటికీ దగ్గరగా సోఫాలో కూర్చుని— ఎదురుగా బల్ల మీద ఉన్న బాటిల్‌ని గ్లాసులోకి వొంపుకుంటున్నాడు శేఖర్.

విభ్రాంతితో నిలిచిపోయింది శారద.

రెండు గ్లాసులు తీసుకున్నాక — అతను సిగరెట్ అంటించి — కిటికీలోంచి

## సంఘర్షణ

శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు.

బిటలయినా మార్చుకోలేదు. గుండెల నిండా పొగ పీలుస్తూ విగ్రహంలా కూర్చు న్నాడు శేఖర్. అతని జుత్తు చెదరి-గాలికి మెల్లగా ఎగురుతోంది.

దగ్గరగా వెళ్ళి చూసింది శారద.

అతని చేతిలో- ఆకుపచ్చని అక్షరాలతో ఉత్తరం నలుగుతూంది. ఆ కళ్ళ నిండా ఏదో వ్యధ. ఎందుకో ఆవేదన. చిక్కని చీకటిలాంటి దిగులూ పశ్చాత్తాపమూ

"ఏమైంది? ఎందుకలా ఉన్నారు?" లాలనగా అడిగింది శారద.

మూగవాడిలా ఉండిపోయాడతను. అతను చూస్తున్నవైపు శూన్యం తప్ప ఏమీలేదు. మళ్ళీగ్లాసు నింపుకోబోతూంటే- ప్రేమతో మృదువుగా వారిస్తున్నట్లతని చేయి తన చేతిలోకి తీసుకుని మెల్లగా అంది శారద "టీ తాగుదాం"

"ప్లీజ్.... శారదా.... యివాళకు నన్ను వదిలెయ్. నాకు కొంచెం ఏకాంతం కావాలి ప్లీజ్...."

వింత అయిన వ్యధనిండిన అతని గొంతు విని చలిస్తూ- "నేను మీ ఏకాంతంపాడుచెయ్యను. మీరివాళ ఎందుకు తాగుతున్నారో విచిత్రంగా ఉంది. మీకు అలవాటులేదనీ, మరీ అవసరమయితే ఐస్ వేసుకు తాగుతారనీ నేను మరచిపోలేను. సాయంత్రంనుంచీ మీరు అతి విచిత్రంగా అయిపోయారు. చెప్పండి.... ప్లీజ్. అసలేం జరిగింది!" ఆతృతగా అడిగింది శారద.

బధిరుడిమల్లె ఉండిపోయాడు శేఖర్.

కన్నులలో మాత్రం ఏదో బాధ.... ఎందుకో పశ్చాత్తాపం.

అతనివేళ్ళ నడుమ నలుగుతున్న ఉత్తరాన్ని చూస్తూ అడిగిందామె. "ఏమిటా ఉత్తరం? ఎవరు వ్రాశారు!"

శిల్పంలా ఉండిపోయాడు శేఖర్.

ఉత్తరం తీసుకుందుకు శారద చేసిన స్వల్ప ప్రయత్నాన్ని అతను కొంచెమైనా ప్రతిఘటించలేదు.

"డియర్ శేఖర్....

క్షేమం. ప్రస్తుతం చాలా సుఖంగా ఉన్నాం నేనూ, ఉషా

జీవితాన్ని మళ్ళీ ఎంజాయ్ చేస్తున్నాం. నా జీవితమూ, ప్రాణమూ అయిన ఉష చాలా చక్కని సహకారం ఇస్తోంది. గతం జ్ఞాపకం రానంత అట్టడుగు పొరలలోకి వెళ్ళిపోయినటు అసలు మునుపేమి జరగనట్టు-ఎంతో ఫ్రెష్‌గా ప్రవర్తిస్తోంది ఉష. ఇది చాలు. మేము సుఖపడేందుకు.

మా జీవితాలు నవజీవం పుంజుకుని- క్రొత్త రాగా లాలపిస్తున్నయ్. నా ఆశలూ కోరికలూ మళ్ళీ రూపుదిదుకుంటున్నయ్ ఈ నవోదయానికి కాంతి కిరణాన్ని ప్రసాదించిన నీకు చాలా కృతజ్ఞతలు. నువ్వు చెప్పకపోయినా నువ్వు చేసిన మేలు నేను గ్రహించకపోలేదు ఎన్ని థాంక్స్ చెప్తే నీ రుణం తీరుతుంది?

నవ్వకు.... ఇప్పుడు నేనూ, ఉషా హనీమూన్‌లో ఉన్నాం. పెళ్ళయిన ఆరేళ్ళకి హనీమూన్, ఈపాటి అదృష్టాన్ని ఆశించలేదు ఆనాడు ఉషని చూస్తూ. ఉషకి కూడా నిన్ను చూడాలని ఉందట. ఇద్దరం త్వరలో వస్తాం.

నీకూ, మీ శ్రీమతికీ మా నమస్కారాలు.

రావ్."

"దీనిలో సంతోషించవలసినదే తప్ప విచారించవలసిందేమీ లేదే!"

సమాధానం చెప్పలేదు శేఖర్.

ఇక శారదలో సహనం నశించింది. కొంచెం కోపమూ వచ్చింది.

"మరీ చిత్రంగామారిపోయారు అసలా పోలియో కేసుని నాకెందుకు పంపారు?"

"అన్నట్లు వాళ్ళకేం చెప్పావ్?" మౌనం నుంచి ఒక్కసారి బయటపడిపోయాడతను.

ప్రిస్టేజ్ నిలబెట్టుకుందుకు ప్రిస్క్రిప్షన్ వ్రాసిచ్చాను ఆలస్యంగా అయినా నయమౌతుందని ధైర్యం చెప్పాను-వృత్తి ధర్మంగా."


"ఆ పాప బాగుపడుతుందని కొంచెమైనా నమ్మకముందా నీకు?" సీరియస్‌గా అడిగాడు శేఖర్.

"ఉహుఁ ప్రాణానికి ముప్పు లేకపోవచ్చు కానీ అవయవాలు సరికావు. ముదిరిపోయింది."

"నిజం చెప్పడం మానేసి అబద్ధమెందుకాడావ్?" నిలదీసినట్లడిగాడు శేఖర్.

చిత్రంగా కనిపించాడతనామెకా క్షణాలలో. తన ఆశ్చర్యాన్నంతటినీ దాచుకుందుకు ప్రయత్నిస్తూ- "మనం డాక్టర్లం. పేషంట్‌లో ఆశను హత్య చెయ్యడం మన సిద్ధాంతాలకు విరుద్ధం. అనుక్షణమూ ఆశను కలిగించడమే మన వృత్తి ధర్మం. ఇటువంటి సందర్భాలలో అబద్ధం అపరాధం కాదు. నిర్మొహమాటంగా చెప్పుకోవాలంటే మనిషి ప్రాణాన్ని మనమెలాగూ నిలబెటలేం. వ్యాధితో పోరాడే శక్తిని మనం మాటలతో ఇంజక్ట్ చేస్తాం. మన వృత్తిలో పాథాలజీ కంటె సైకాలజీకే ఎక్కువ బలం వుంది. ఏమంటారు?"

"ఆ పేషంట్ పసిపాప. నీ మాటలా పాపలో ధైర్యం కల్పించలేవు."



"తల్లితండ్రులలో ఆశను రేకెత్తించక పోతే...."

"నువ్వు పొరపాటు చేశావు శారదా! ఆ పాప జీవితాంతమూ అలాగే మిగిలిపోతుంది. కాళ్ళూ, చేతులూ కదలిక లేకుండా ఎక్కడపడితే అక్కడ ముదలా ఉండిపోతూ— ఆ పాప తన జీవితంతో పాటు తనవారి జీవితాలను కూడా నరకం చేస్తుంది. ఎందుకో నువ్విలాగ ఆలోచించలేకపోయావు. అలా ఆలోచించగలిగితే— నీ ప్రిస్క్రిప్షన్‌లో ఆర్సెనిక్ కూడా ఉండేది."

"శేఖర్!" శారద అరిచింది. "ఏమిటి మీరనేది? మనం డాక్టర్లమని మరచిపోయారా? మందులతో మనుష్యుల వ్యాధులను నయంచేయడం మన పవిత్ర కర్తవ్యం? హత్యలుచేసే అధికారం మనకి లేదు."

విరక్తిగా, భారంగా నవ్వాడు. శేఖర్. "అబద్ధాలాడటం నేరంకాదన్నావు. నిజమే. డాకర్ ఈజె లైసెన్స్‌డ్ మర్డరర్. ఇది నువ్వు వినలేదనుకోను."

"వ్యాధిని నిర్మూలించలేక- మనిషిని మటుపెటడంకంటె మహా మూర్ఖత్వం మరొకటుంటుందనుకోను."

"నువ్వు సరిగా ఆలోచించలేకపోతున్నావు. ఒక హత్య చెయ్యడం మానేసి— రెండు హత్యలకి విత్తనాలు జల్లావు— నీ ఆశావచనాలతో నీ వృత్తి, నీతృప్తి చూసుకున్నావు కానీ అవతల రెండు బ్రతుకులు తీసుకు తీసుకు నశిస్తాయని గుర్తించలేకపోయావు."

"మీరు సరిగా ఉన్నారా? అసలు మీ ఉద్దేశమేమిటి?"

"వాళ్ళు పెద్ద ధనవంతులేమి కారు. నిజానికి ఎంత ఖర్చుపెట్టినా మెరుగయ్యే పరిస్థితి కాదు కాళ్ళూ, చేతులూ ఉండి కూడా కదలిక ఉండని ఆ పాప బ్రతుకు బాడరాతి కంటె అధికంగా ఉండదు. ఎముకా కొరగాని బ్రతుకై పోతుంది. తను బ్రతికినందుకు అనుక్షణమూ పరితపిస్తూనే ఉంటుందా పాప- పోలియో మూలంగా మెదడు ఆలోచించే శక్తిని కోల్పోకుండా ఉంటే."

"అందుకని ఆ పాపను బలవంతంగా చంపుతామా? అయితే వికలాంగులూ, దీర్ఘరోగులూ అందరూ మరణించవలసిందేనా? ఇదేనా న్యాయం? ఇదేనా మానవత్వం? వైద్యశాస్త్రం నిర్ణయించిన న్యాయాలూ, ధర్మాలూ యివేనా?"

"ఆవేశపడుతున్నావు శారదా. సరిగా ఆలోచించలేకపోతున్నావు. సరేలే, ఆ విషయం మరచిపో."

మరొక గ్లాసు తీసుకుని- ఐస్ వేసుకోకుండానే తాగి- సిగరెట్ అంటించుకుని- శారద నుంచి శూన్యంవంక తిరిగిపోయాడు శేఖర్.

కొన్ని నిముషాలు మౌనంగా, ప్రశాంతంగా గడిచిపోయాయి.

ఇద్దరిలోనూ ఉద్రేకాలూ, ఆవేశాలూ చల్లారిపోయాయి.

ఏదో గుర్తుకు వచ్చినట్లు శారద శేఖర్ చేతిని తన చేతిలోకి తీసుకుంది.

"పల్స్ చూస్తున్నావా! అవసరంలేదు. శారీరకంగా నాకేమి కాలేదు శారదా!"

"మరి?" అడిగింది శారద.

ఆలోచనలో ఉండిపోయాడు శేఖర్.

"నా దగ్గర మీకు రహస్యాలుంటాయంటే- నేను నమ్మలేను. చెప్పండి.... ఉష ఎవరు?"

ఆమె స్పర్శ అతన్ని ఆర్ద్రంచేస్తున్నది. మెల్లగా కరిగిపోతున్నాడు శేఖర్.

"నువ్వు క్షమించలేవు శారదా. నన్నెంత ప్రేమించినా- క్షమించలేవు.... భరించనూలేవు. నువ్వు స్త్రీవి."

దెబ్బతిన్నట్టు చూసింది శారద. అతని చేతిని వదిలేసి వెనక్కి జరిగింది. అది గమనించకుండానే అన్నాడతను. "నిజానికి నన్ను నేనూ క్షమించుకోలేకపోతున్నాను. అంతరాత్మ— మనిషికి ఎంత మిత్రుడో అంత శత్రువు కూడా అని ఆలస్యంగా గుర్తించాను. అందుకే యింత శిక్ష. ఇలా దగ్గరకు వచ్చి నా గుండెలమీద చెవిపెట్టి విను. సంకెలల సంగీతం వినిపిస్తుందేమో! సెతస్కోపుకందే శబ్దాలు కావవి. హృదయానికే వినిపించే మానసిక ఘోష.

నేనంటే నీకెంత ప్రేమో తెలుసును శారదా. అందుకే నీనుంచి అంతా దాచుకోవడం. నిజం తెలిస్తే- నువ్వు నన్ను సహ్యించుకుంటావు. అందుకనే దొంగలాగా నీ నుంచి నా మనసుని దాచుకోవడం."

"మీరు మనుషులనీ మంచివారనీ అనుకున్నాను. నా స్థానం మీ మనసులోనే అనుకున్నాను అన్నీ భ్రమలని తేల్చివేశారు. ఈ చేదునిజం తెలియకపోయినా బాగుండేది- భ్రమలలో అయినా సుఖపడేదాన్ని."

"త్వరలో ఉష వస్తుందనుకుంటాను. నేను పదరోజులు మా వూళ్ళో ఉండి వచ్చేదా?"

భారంగా నవ్వాడు శేఖర్. "ఆడదానివనీ. అసూయాపరురాలివనీ నిరూపించుకున్నావ్ నీకు నువ్వే. శారదా...... నీ ప్రయాణం పూర్తి అనవసరం. ఎవరికీ చెప్పకూడదని అనుకున్నాను కానీ- చెప్పక తప్పడంలేదు. ఆవేశపడకుండా నిర్మలమయిన మనసుతో విను. నువ్వు కూడా నన్ను క్షమించలేకపోతే— యీ ప్రపంచంలో నాకు క్షమ దొరికే చివరి అవకాశం కూడా మిగలదు."

ఆమె- అతని కన్నులలోకి చూసింది. వాటిలో- చిక్కని నీడలూ, భాషకందని భావాలూ."

* * *

రావ్ చాలా ఆప్తుడు. ఇంటర్ వరకూ కలిసి చదువుకున్నాం. తరువాత అతను బి. ఏ. కోసమని వాల్తేరు వెళ్ళిపోయాడు. మెడిసిన్ చదివేందుకు నేను ఢిల్లీ వెళ్ళిపోయాను చిన్నాన్న దగ్గరకి.

రావ్ చాలా డైనమిక్ పర్సనాలిటీ. ఫిలాసఫర్ కూడా. టైమ్ కాన్షస్‌నెస్ కనిపించేది అణువణువునా. నిద్రపోవడం కూడా అవసరమైతే తప్ప చేసేవాడు కాదు. నిద్ర టైము వేస్టనేవాడు. జీవితకాలం చాలా తక్కువని అందులో నిద్రకోసం ఎక్కువ వినియోగించడం తెలివి తక్కువనీ వాదించేవాడు. కంచెడన్నాన్ని ఒక్క ముద్దగా తిని ఆకలి తీర్చుకోవాలనే ఆతృత రావ్‌లో కనిపించేది.


సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U (CEYLON) R.A.M.P
గవర్నరుపేట.. మ్యూజియం రోడ్..విజయవాడ.2 (A.P)

సెక్సు సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

# సంఘర్షణ

జీవితాన్ని జుర్రుకుందుకు ఉబలాటపడే వాడు. అతని ఆశలు కూడా అసామాన్యం గానే ఉండేవి. అతనవన్నీ నాకు చెప్తూంటే ఆశ్చర్యపడేవాడిని. క్రమ క్రమంగా అత నొక ఆశ్చర్యార్ధకమై పోయేవాడు. ఆ వింత మనిషి ఉరుకులూ పరుగులుగా జీవించే వాడు, సాహిత్యం, స్నేహం. సినిమాలు. షికార్లు, పుస్తకాలు, చదువులు – నాటకాలు .... ఎక్కడ చూసినా రావ్‌దే అగ్ర స్థానం, అతని మీద అపరిమితమైన అభిమానం నాకు అంతకంటె ఎక్కువగా ఆరాధనా భావం అంతగా ఆకర్షించుకుని ఆకట్టుకున్నాడు నన్ను.

చదువులలో వ్యత్యాసం – మమ్మల్ని వేరు చేసింది. మేము దూరమయ్యాం. విశేషాలు లేకుండా ఫార్మాలిటీ కోసం ఉత్తరాలు రాయడం అతని పద్ధతికి విరుద్ధం, ఏకోన్ముఖంగా ఉత్తరాలు సాగించడం నా కలవాటు లేదు, అయినా మా సన్నిహిత్వాన్ని ఉత్తరాలు ఎక్కువ చెయ్యలేవు. ఒక దశాబ్దంపాటు మేము వ్రాతలో పలకరించుకోనేలేదు. ఇక ఉష గురించి చెప్తాను. ప్రశాంతంగా వినాలి మరి. అబద్ధమూ, కల్పనా లేకుండా నేనెలా ఫీలయ్యానో అలాగే చెప్తాను. నిజం కనుక నమ్మదగినదిగా ఉండకపోవచ్చు.

ప్రేమంటే ఏమిటో తెలియని వయసు నాది. నిజంగా యౌవనం అస్తమిస్తే తప్ప ప్రేమతాలూకు అర్థమూ అసలు రూపమూ అవగతంకావు. యౌవనంలో తెలిసివచ్చే ప్రేమ వట్టి భ్రమ నల్లమేఘాల వెండ అంచులలాగా ఆకర్షించుకుని అంధుల్ని చేస్తుంది. ఆ దశలో ఉషను చూశాను. యౌవనంలో స్త్రీ పురుషులకు – ఒకరిలో ఒకరికి కనిపించేవి అందాలు మాత్రమే, ఆ స్థితిఅంతే. బాహ్యేంద్రియాలలోనే తప్ప ఆంతర్యంలో ఆ ట్టే చలనం కలగదు. తరుణ వయస్సులోని గారడీ ఇది. మోహానికే తప్ప ప్రేమకు తావుండదు యౌవనంలో

ఉష అందంగా కనిపించింది. తేనె. వెన్న కలిపి చేసినట్లు చిత్రంగా వుండే శరీరం. దానినుంచి వెన్నెలలాంటి కాంతి. అందాల చందమామలవంటి కళ్ళు .... .... కోపమొస్తుందా శారదా? అయితే యిక చెప్పను. ఉష అరుదైన సౌందర్యవతి అని అంగీకరించు- చాలు.

ఉషతో స్నేహం అయింది. యౌవనంలో ఉన్న మరొక లోపమేమిటంటే అదర్ సెక్స్‌తో స్నేహం ప్రేమలా తోచడం. కళ్ళతోపాటు మెదడుకీ హృదయానికీ కూడా అందమైన పొరలు కప్పేసి తారుమారుగా చూపుతుంది. యౌవనం. ఉషని ప్రేమించాననుకున్నాను.

జీవితం కొంతసాగి – వయసుతోపాటు బాధ్యతలు పెరిగి – జీవితంలోని వాస్తవికత అర్థమయ్యాక కానీ తెలుసుకోలేకపోయాను – ఉష అంటే నాకున్నది ప్రేమ కాదనీ – దీపావళినాటి కృత్రిమపు వెలుగులాటి మోహమనీ. ప్రేమ వెన్నెలయితే – మోహం, తిరిగిరాని దీపావళివంటిది కాదా?

రావ్‌ని చాలా సంవత్సరాల అనంతరం కలుసుకునే అవకాశం లభించింది వృత్తి రీత్యా. వాల్తేరులో మెడికల్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళి రావ్‌ని కలుసుకుందుకు ప్రయత్నించాను.

మొట్టమొదట అతన్ని చూసే సరికి పొరబడానేమో అనీ పోల్చుకోలేక పోతున్నానేమో అనీ సందేహించవలసి వచ్చింది. రావ్ ఇచ్చిన అడ్రసూ, ఇంటి ముందరి నేమ్ బోర్డూ తప్పని అనుకోడం మూర్ఖత్వమే.

ఎంతో మార్పు వచ్చేసిందతనిలో.

అతనే ఒకప్పటి నా మిత్రుడు రావ్ అనుకుంటే – అంతా అవాస్తవంగా తోచింది.

అతని కళ్ళలో కళ లేదు. ముఖంలో ఉత్సాహం లేదు. మనిషిలో చైతన్యం లేదు. లాంఛనప్రాయమైన పలకరింపు మినహా ఆప్యాయతా లేదు. ఆరాటమూ లేదతని మాటలలో. విస్కీ తాగుతూ. సిగరెట్ కాలుస్తూ అరగంటకోసారి అతి తప్పనిసరి అయినట్లు ఏదో అనేవాడు. అలాగ రెండు గంటలు గడిచాక – అతని నిశ్శబ్దాన్ని నిర్లిప్తతని భరించలేక అడిగాను – "ఏం జరిగింది రావ్?"

"ఏమీ జరగలేదు. జీవితంలో వెనక్కి చూసుకుంటే – వోటి ఎడారి నాలుగు సంవత్సరాలు నాశనమైపోయాయ్."

"ఎందుకని?" మృదువుగా, కుతూహలంగా అడిగాను.

"ఉష... వటి సెంటిమెంటల్ ఫూల్ .... అంతే, ఆమె అంటే ఎంతో ప్రేమ. నన్నూ,, నా జీవితాన్నీ చాలా నాశనం చేసింది.... బతుకు నరకమై పోయింది. ఒక్కనిజం తెలిసివచ్చింది శేఖర్. స్త్రీ పురుషుణ్ని స్వర్గంలో విహరింపజేయనూ కలదు, నరకంలోకి విసిరి పారెయ్యనూ గలదు. ఎంత త్వరగా చేరువౌతుందో అంతకంటె త్వరగా దూరం కాగలదు. ఇది తెలియక ఉషతో నాజీవితాన్ని ముడివేసుకున్నాను. ఆ బంధమూ, అనుబంధమూ తెంపుకోవడం నాతరంకాక మనసారా పశ్చాత్తాపపడుతున్నాను స్త్రీ కేవలం పురుషుణ్ని వంచించడానికే సృష్టించబడిందేమో."


"ఉష ఎక్కడ?"

"లోపల గదిలో ఉంటుంది. చూడాలని ఉంటే వెళ్ళి చూసిరా. ప్రయోజనం కంటె నష్టమే ఎక్కువ ఉంటుందనుకుంటాను. ఆమె నీకేమి అద్భుతమైన రిసెప్షన్ యివ్వదు."

బాధ కలిగింది అతని మాటలు వింటూంటే. అతని పరిస్థితికి జాలి వేసింది. రావ్ నా మిత్రుడు. అతని సుఖదుఃఖాలతో నాకు చాలా ప్రమేయం ఉంది.

"ఆమెకూ, నీకూ ఏమైంది రావ్?"

"ఆమె చాలా దూరం అయింది శేఖర్. మనిషన్నాక మంచీ చెడూ ఉండి తీరతాయ్. జీవితం అన్నాక కష్టమూ సుఖమూ తప్పవు అతివేగంగా పరుగెత్తే కాలంలో. గడచిన కాలం తలుచుకుంటూ వర్తమానాన్ని. భవిష్యత్తునీ భగ్నం చేసుకోడం మూర్ఖత్వమంటాను నేను. ఉష అంగీకరించదు. మనిషి పరిష్కరించలేని

# సంఘర్షణ

సమస్యను కాలానికి వదిలివెయ్యడం కంటె మార్గాంతర మేముంది ? ఎన్నో ప్రయిత్నాలు చేసి విఫలమైనా జీవితంతో రాజీపడటాని కంగీకరించదు ఉష అందుకే యిలా ఉంది నా బ్రతుకు ఆప్త మిత్రుడవి కనుక మరొక రహస్యం కూడా చెప్పుకుంటాను ఉష- నన్ను చూసి ఎడాద దాటిపోయింది" విస్కీ గ్లాసు వెనుక ముఖం చాటుచేసుకున్నాడు

నౌకరు సహాయంతో ఉష గది చేరుకున్నాను ఆతృతగా

ఆ గదిలోకి చూసేసరికి మరి ఆశ్చర్యం కలిగింది.

ఆమెలో సౌందర్యం ఎనాడో అస్తమించింది. మిగిలిన శిధిలాలు ఒకనాటి ఆమె అందాన్ని గుర్తుచేయలేక విఫలాలౌతున్నాయి. కొరుమబ్బులు కప్పిన జాబిల్లలా ఉంది ఉష

ఆమె ఒడిలో....

డాకరునైన నాకే భరించరాని ఆకృతి ఎదురైంది.


బలి ఎముకలు నాలుగు.... వాటిని కప్పుతూ పలుచని చర్మం- అంతే.... చర్మానికీ, ఎముకకీ మధ్య మచ్చుకయినా మాంసం లేదు.

పిశాచానికి పిల్ల అయితే అంత వికృతంగా ఉండవచ్చునేమో. కాని .... ఆ పిల్ల ....ఉష కుమారె.

కొన్ని భయంకరమైన నిజాలు వినడమె కష్టం చూడటం మరీ కష్టం.

పేషెంట్ల కండలనుకోసి. రక్తాన్ని పండి, ఆపరేషను చేసిన డాకరునే నేను.


ప్రెగ్నెటోన్ ప్రసవించేవరకు ఉపయోగం::
• ప్రథమ మాసముల వేవిళ్లు,
• మధ్యమాసముల నీరుచూపుట,
• తర్వాత మాసముల గర్భవాతములు,
• అకాల ప్రసవము నివారించును.
బేబీక్స్ లివర్ డ్రాప్స్ 1942 స్థాపితం
• లివరు, అనాస వ్యాధులు నివారించి బలము నిచ్చును.
తయారు: ఔషధి ఫార్మస్యుటికల్స్ • గుడివాడ.
* అన్ని మందుల షాపులలో దొరకును.

కాళీయ మర్దనం
ఫొటో: వై. బాలయ్య. విద్దిపేట

కాని- అత్యంత ఆప్తులూ ఆత్మీయులూ పేషెంట్లయితే డాక్టరు గతి ఏమౌతుందో అప్పుడే అర్థమైంది నాకు. భరించలేక వెనక్కి వచ్చేశాను. పిరికివందలా.

"ఉషను చూశావా? ఒకప్పుడు చాలా అందంగా ఉండేదిలే. లోకంలో ఎవరికీ లేనంత అందం."

"పాపనూ చూశాను." అపరాధిలా అన్నాను

"ఆ పాప నా పాలిటి శాపం."

"రావ్ ......"

రావ్ కళ్ళనిండా నీళ్ళున్నాయి. అతనేడుస్తున్నాడు.

మగవాడ కన్నీటి మీద నాకు అసహ్యమే తప్ప ఎంతమాత్రమూ సానుభూతి కలగదు

కన్నీటి శక్తి, సౌందర్యమూ అందమైన ఆడవాళ్ళ వదనే

రుద్ధ కంఠంతో చెప్పాడు రావ్. "ఆ పాప మూలంగా తల్లి అయింది ఉష. మాతృత్వం స్త్రీకి అంత గర్వ కారణమని నాకు తెలియదు ఉష గర్వాని కంతులేదు. ఆమె ప్రవర్తన చూసి కోపం వచ్చేది. పాప పుట్టాక రోజులో ఎప్పుడో కాని నన్ను చూసేదేకాదు. భోజనం కూడా వడ్డించేవాడు. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అయింది ఉషకు పాప. మునుపు ఉషనుంచి లభించిన ప్రేమలో తొమ్మిది వంతులు తనే తీసుకుంటున్న పాపను చూస్తే నాకు అసూయా, కోపమూ కలిగేవి. నేను విచిత్రమైన మనిషినయితే కావచ్చు కాని ఒక్క నిజమూ దాచటం లేదు నీ దగ్గర పాపను చూసుకుంటూ నన్ను నిర్లక్ష్యం చేస్తున్న ఉష మీద పటరాని కోపం వచ్చేది. కాని- ఏం చేయగలను ? ఆమె అంటే అమితమైన ప్రేమ.

పెళ్ళయిన ఏడాదికే పాప పుట్టింది. అప్పటికింకా వైవాహిక మాధుర్యంలోని క్రొత్తదనం కొంచెమయినా మాయనే లేదు. ఆనందానుభూతులకోసం ఆరాటం అణుమాత్రమైనా తగ్గనేలేదు. అతిత్వరగా ఉపయించేసింది పాప- మమ్మల్ని సుఖపడనివ్వడం తనకెంత మాత్రమూ ఇష్టం లేనట్టు. ఆ ఆరునెలల విరహమే దుర్భరమైపోయింది నాకు. అయితే- కన్నులతో చూసుకుందుకూ, మనసారా మాట్లాడుకుందుకు అవకాశముండేది కనుక ఎలాగో నిగ్రహించుకునేవాడిని. నేను ఊహించలేదు- ఉష కూడా చాలామంది ఆడవాళ్ళ మల్లె తల్లికాగానే భర్తను మరచిపోతుందనీ, పాపనే తన ప్రాణంగా ఎంచుకుని నన్ను నిర్లక్ష్యం చేస్తుందనీ, మాతృత్వం మీద ఎంత మమకారమున్నా, అది ఎంత గర్వకారణమైనా- తన జీవన సహచరుడి సుఖాలనూ సరదాలనూ ఉత్సాహోద్రేకాలను పూర్తిగా మరచిపోయే స్త్రీనెలా క్షమించడం? అయినా క్షమించాను- ఉష కనుక.

ఏడాది తిరగనే లేదు, కునికే నక్క మీద తాటిపండు పడ్డట్టే అయింది మా బ్రతుకు. పాపకి పోలియో వచ్చింది. కొంచెం ఆలస్యంగా తెలిసిందది మాకు. ఆ నాటినుంచి ఉష మరింత అంటుకుపోయింది పాపతో.

వేలకు వేలు తగలేశాం. అందుకు విచారించలేదు. మద్రాసు, రాయవెల్లూరు, బొంబాయి, కలకత్తా - పాపని చూపని డాకరు లేదు. పాపతో పాటు నేనూ ఉషా కూడా చిక్కి శల్యాలమయ్యాం. రెండేళ్ళపాటు మాకదేపని. డాక్టరందరూ ఓటమి అంగీకరించారు. అప్పటికి కాని ఉష ప్రయాణాలు మానలేదు. బ్రతుకు మీద రోత పుట్టినంత పని అయింది నాకు.

పాపను విడిచి క్షణం ఉండదు ఉష కన్నులలో వత్తులు వేసుకుని ఆ పాపను కాపాడుతూ కూర్చుంటుంది. అందుకే నమ్మకమైన మనిషిని ఏర్పాటు చేస్తానన్నాను పాప కోసం. మాతృత్వం లోని ఆ మూర్ఖత్వమేమిటో కాని—తనుతప్ప అందరూ పాపకు శత్రువులే అని నిర్ణయించుకున్నట్లు నా సూచనను త్రోసి పుచ్చింది ఉష. ఆమె అన్నపానాదులన్నీ ఆ గదిలోనే. ఆ గది విడిచి అతి అరుదుగా బయటకు వస్తుందామె.

ఉషకు కావలసింది ఆ పాప. నేనేమై పోయినా సరే ఆమె పట్టించుకోదు పగలూ రాత్రి అక్కడే మకాం. నేను పాపకి తండ్రినన్న విషయం ఉషకు గుర్తుందో లేదో?

శేఖర్...ఆ పాప జీవితం అంతే యిక. ప్రాణముండీ చైతన్యం లేని పిండిబొమ్మ. వయసు వస్తున్నా ఆ బొమ్మలో ఏమి పెరుగుదల లేదు. ఆ పాప ఏనాటికీ అంతే.

ఆ పాపను విడచి ఉండదు ఉష. ఏ దుర్ముహూర్తాన పుట్టిందో కాని పాప నన్ను ప్రబల శత్రువులా ఏడిపిస్తూంది. ఉషనూ శాశ్వతంగా దూరం చేస్తుందేమో! రెండువైపులా దహించుకుంటున్న కొవ్వొత్తివంటి యౌవనం గతించిపోయేలోగా మా సమస్యకు నిష్కృతి లభిస్తుందన్న ఆశ లేశమైనా కనిపించడంలేదు.

సారీ శేఖర్ .... ఎన్నేళ్ళకో కలిపించిన నీకు ఉత్సాహంగా కబురు చెప్పలేక పోయాను. నా ఏడుపుతో నీ మనసు కలుషితం చేశాను. క్షమించు.... ఏమైనా చెప్పుకో గలిగేంత సన్నిహిత్వం తక్కువ మందితో ఉంది నాకు."

జాలివేసింది నాకు రావ్‌మీద.

అతని ఆవేదనా, ఆరాటమూ అర్థమయ్యాయి. సమస్య సమగ్రంగా అర్థం చేసుకున్నాను. ఆ సమస్యకు పరిష్కారమూ స్ఫురించింది.

"ఒక్కసారి నాతో రా...."

రావ్‌ని వెంటపెట్టుకుని ఉష గదివంక నడిచాను.

"ఇతను శేఖర్, నా ఫ్రెండ్. డాక్టర్" పరిచయం చేశాడు రావ్.

ఉష నా వంక చూసింది—నమస్కారం పెడుతూ. ఆమెకు నేనే మాత్రమూ జ్ఞాపకంలేను. ఆ పాప తప్ప ఏమీ జ్ఞాపకం ఉండదు ఉషకి— రావ్ అన్నట్లు.

"పాపను చూస్తాను...."

భీత హరిణిలా చూసి— మృదువుగా పాపను నా ముందుకు జరిపింది ఆమె భయమూ, అవిశ్వాసమూ ఆ కన్నులలో కనిపిస్తూనే వున్నాయి నాకు. పాపకు తను ఒక్కతే రక్షకురాలు, మిగిలినవారందరూ పాప పాలిటి పిశాచాలు. ఇదీ ఆమె భావం అది ఆమెలో ఎందుకో ఏర్పడింది అలాగ.

పాపకు నాలుగేళ్ళంటే నమ్మలేరెవరూ. నాలుగేళ్ళ పిల్లలా లేదు. నాలుగు చీపురు పుల్లలను ముడి పెట్టినట్లుంది. వాటిలో ప్రాణమున్నదంటే సందేహాస్పదమే ఆ ఎండు పుల్లలలో ప్రాణం పోసేంత శక్తి వైద్య శాస్త్రానికెక్కడుంది.

అయిదు నిముషాలు పాపను పరీక్షించినట్లు నటించాను. ఐదు నిముషాలు ఉషను మోసం చేశాను. ఐదు నిముషాలపాటు ఉష కన్నులలో ఆశాదీప కళికలు వెలిగించాను. "చాలా ఎడ్వాన్సయిపోయింది. ఫరవాలేదు. పూర్తిగా నిరాశ చేసుకోనవసరం లేదు. భగవంతుడు చల్లగా చూస్తే పాప బాగుపడవచ్చు. లేటెస్ట్ ఇన్వెన్షన్....వాడి చూద్దాం" అలా చెప్తూంటే నా గొంతు వణికింది.

ఉష నన్ను దేముడినిమల్లె చూస్తూంది. నేరం చెయ్యడం ఎంత కష్టమో అనుభవానికి వస్తూంది. కత్తితో పొడిచి చంపడం కంటె వెయ్యిరెట్లు కష్టం అబద్ధాలు చెప్పి మనసును మోసం చేయడం. కాని—గత్యంతరం లేదు. రావ్ సమస్యకి అంతకంటె పరిష్కారం మరొకటి లేదు. పాప బ్రతుకు పగటి దీపమే అని తెలుసు. ఎండిపోయిన లేత చిగురాకు కోసం రెండు నిండు జీవితాలు నాశనం కావడం అన్యాయమనిపించింది. స్త్రీకి మాతృత్వం — జీవితంలో ఒక భాగమే తప్ప అదే జీవితం కాదని బోధిస్తూంది మెదడు.

రావ్ అభ్యర్థనలోని దైన్యం నన్ను కరిగిస్తోంది.

అతని మాటలలో సూచించబడిన మార్గం నాకు సమంజసమనిపించింది.

నిజం శారదా.... నా కా పసికందు మీద ఏ కోపమూ కసిలేదు. ఉన్నదంతా ఉషా, రావ్‌ల మీద జాలి. వాళ్ళ జీవితాల మీద ప్రేమ—అందుకే అంత దుస్సాహసం చేశాను

కొన్ని నేరాలు చేసేటప్పుడు అంతే భయమనిపించదు. వాటి పరిణామాల నెదుర్కోడం మాత్రం లక్ష రెట్లు కష్టం. అదే తెలిసి వస్తూందిప్పుడు.

ఉష ముఖం చూసే ధైర్యం లేదునాకు.

రావ్‌కి నిజం తెలుసునో తెలియదో — అదీ సందేహాస్పదమే.

అంతా మరచిపోవాలని మహా ప్రయత్నం చేశాను.

ఉష, రావ్ వస్తే మళ్ళీ ఆ భయంకర అధ్యాయం తెరచుకోక మానదు.

ఆ పీడకల భరించడానికి నాకు శక్తి లేదు.

మేలు చేస్తున్నానన్న ఉద్దేశంతో కీడు చేశాను. క్షమాపణ అర్థించేందుకు కూడా అర్హత లేదు నాలో.

"చెప్పు శారదా... కనీసం నువ్వయినా క్షమించగలవా నన్ను?"

"పశ్చాత్తాపంతో వేగిపోతున్న మనసుకి శీతల సాంత్వన అవసరం శారదా..."

తెల్లబోయి ఉండిపోయింది శారద.

అపరాధిలా తలదించుకున్నాడు శేఖర్.

చాలానిముషాలు అలాగ గడచిపోయాక మెల్లగా అడిగాడతను— "ఏం శారదా. నన్ను క్షమించగలవా?"

ఒక నిర్ణయానికి వచ్చినట్లుందామె. "డాక్టరుగా మిమ్మల్ని క్షమించడం నా తరం కాదు. ఏ డాక్టరుకీ హత్యచేసే అధికారం లేదు. అలా చేయడం అమానుషం కూడా.

కాని...."

ఆశగా చూసేడతనామె వంక.

"అర్థాంగిగా మిమ్మల్ని క్షమించగలను. అభిమానాల ఆవేశంలో—మేలు చేయబోయి కీడు చేశారు. అజ్ఞానం ఎన్నటికీ క్షమార్హమే". ★

